ఎస్బీఐ దాదాపు ప్రతీ సంవత్సరం ఇదే సంఖ్యలో పీఓ పోస్టులను భర్తీ చేస్తోంది. డిసెంబరు 31, 2023 కల్లా గ్రాడ్యుయేషన్ పూర్తిచేసుకునే అభ్యర్థులు కూడా దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంది. అంటే ఆ తేదీ లోగా పరీక్షలు పూర్తయి ఫలితాలు వెలువడాలి. కాబట్టి చివరి సంవత్సరం లేదా చివరి సెమిస్టర్‌లో ఉన్న అభ్యర్థులు అప్పటిలోగా పరీక్షలు రాసి వాటి ఫలితాలు వెలువడినట్లయితే వారికి ఇదో మంచి అవకాశం అవుతుంది.



స్టేట్ బ్యాంకులో 2000 పీఓ కొలువులు

దేశంలోని అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంకు- స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ) సెంట్రల్ రిక్రూట్‌మెంట్ & ప్రమోషన్ డిపార్ట్‌మెంట్, కార్పొరేట్ సెంటర్... 2000 ప్రొబేషనరీ ఆఫీసర్ ఖాళీల భర్తీకి ప్రకటన విడుదల చేసింది. డిగ్రీ అర్హతతో దరఖాస్తు చేసుకోవచ్చు. అభ్యర్థులకు ప్రిలిమ్స్, మెయిన్, సైకోమెట్రిక్, గ్రూప్ ఎక్సర్‌సైజ్, ఇంటర్వ్యూల ద్వారా నియామకాలుంటాయి. ఎంపికైన వాళ్లు దేశవ్యాప్తంగా ఉన్న ఎస్బీఐ శాఖల్లో విధులు నిర్వర్తించాలి. అన్నీ కలిపి నెలకు సుమారు రూ.లక్ష జీతం ఉంటుంది.

ముఖ్యమైన టాపిక్స్

వివిధ సబ్జెక్టుల్లో గత సంవత్సరం వచ్చిన ప్రశ్నలు, టాపిక్స్‌ను పరిశీలిస్తూ.. సిద్ధమవ్వాల్సిన ముఖ్యమైన టాపిక్స్‌ను చూద్దాం.

క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్/ డేటా ఇంటర్ప్రెటేషన్: ప్రిలిమ్స్ పరీక్షలో డేటా ఇంటర్ప్రెటేషన్ నుంచి 15 ప్రశ్నలు, క్వాడ్రాటిక్ ఈక్వేషన్-5, నంబర్ సిరీస్-5, అరిథ్‌మెటిక్ ప్రశ్నలు-10 వరకు వచ్చాయి. మెయిన్స్ పరీక్షలో డీఐ-24, డేటా సఫిషియన్సీ-3, క్వాంటిటీ కంపారిజన్ (క్యూ1-క్యూ2)-5, నంబర్ సిరీస్-3 ప్రశ్నలు వచ్చాయి. ఈ టాపిక్స్ అన్నీ బాగా సిద్ధమవుతూ అరిథ్‌మెటిక్ టాపిక్స్ అన్నింటినైనా బాగా పట్టు సాధించాలి.

రీజనింగ్: దీనిలో ప్రిలిమ్స్ పరీక్షలో సీటింగ్ అరేంజ్‌మెంట్ అండ్ పజిల్స్ నుంచి 23 వరకు, సిలాజిజమ్-5, బ్లడ్ రిలేషన్స్-3, డైరెక్షన్స్-2, కోడింగ్-డీకోడింగ్-1, వర్డ్ ఫార్మింగ్ నుంచి 1 వచ్చాయి. మెయిన్స్‌లో సీటింగ్ అరేంజ్‌మెంట్ అండ్ పజిల్స్-20, ఇన్‌పుట్-అవుట్‌పుట్-5, సిలాజిజమ్-2, కోడింగ్-డీకోడింగ్-2, కోడెడ్-ఇనీక్వాలిటీ-4, డేటా సఫిషియన్సీ-2, లాజికల్ రీజనింగ్-8 ప్రశ్నలు వచ్చాయి. కాబట్టి ఈ టాపిక్స్ అన్నీ బాగా ప్రిపేర్ అవ్వాలి.

ఇంగ్లిష్: ప్రిలిమ్స్‌లో రీడింగ్ కాంప్రహెన్షన్ నుంచి 9 ప్రశ్నలు, పారా జంబుల్డ్-5, వర్డ్ రీ అరేంజ్‌మెంట్-5, ఫిల్లింగ్ ది బ్లాంక్స్-5, ఫైండింగ్ ది ఎర్రర్స్-3, వర్డ్ యూసేజ్-3 ప్రశ్నలు వచ్చాయి. మెయిన్స్‌లో కాంప్రహెన్షన్-13, ఎర్రర్స్-5, క్లోజ్ టెస్ట్-5, మ్యాచ్ ది కాలమ్-5, ఫిల్లర్స్-2, రీ అరేంజ్‌మెంట్ ఆఫ్ వర్డ్-5 ప్రశ్నలు వచ్చాయి. ప్రిలిమ్స్, మెయిన్స్‌లోని ప్రశ్నల స్థాయిని గమనిస్తూ గ్రామర్‌పై అవగాహన పెంచుకుని దాని ఆధారంగా వచ్చే ఈ మోడల్ ప్రశ్నలకు సిద్ధం కావాలి. అదేవిధంగా మెయిన్స్‌లోని డిస్క్రిప్టివ్ పేపర్ కోసం ఎస్సే, లెటర్ రైటింగ్ బాగా సాధన చేయాలి.

ఇలా సన్నద్ధం కండి

బ్యాంక్ పరీక్షలన్నింటిలో ఎస్బీఐ పీవో పరీక్ష హెచ్చు స్థాయిలో ఉంటుంది. సిలబస్, సబ్జెక్టుల్లో ఎలాంటి భేదం లేనప్పటికీ ప్రశ్నల స్థాయిలో మాత్రం తేడా ఉంటుంది.

- గతంలో జరిగిన పరీక్షల ప్రశ్నపత్రాలను పరిశీలిస్తే ఏ తరహాలో ప్రశ్నలు వస్తున్నాయో అర్థమవుతుంది.
- ఇంతకుముందు నుంచీ బ్యాంకు పరీక్షలు రాస్తున్న అభ్యర్థులు ఎస్బీఐ పీఓలో అడిగే ప్రశ్నల స్థాయి, శైలిని గమనించి తదనుగుణంగా సన్నద్ధం కావాలి.
- మొదటిసారి పరీక్ష రాసే అభ్యర్థులు మాత్రం ప్రాథమిక స్థాయి నుంచీ ప్రిపేర్ అవ్వాలి. ముఖ్యంగా అరిథ్‌మెటిక్, రీజనింగ్ సబ్జెక్టుల్లోని టాపిక్స్ అన్నింటి మీదా గట్టి పట్టు పెంచుకోవాలి. ఆయా టాపిక్స్‌లో ప్రాథమిక స్థాయి నుంచి హెచ్చు స్థాయి వరకూ ఉండే మోడల్ ప్రశ్నలు సాధన చేయాలి.
- ప్రిలిమ్స్ పరీక్షకు దాదాపు రెండు నెలలు, మెయిన్స్‌కు దాదాపు మూడున్నర-నాలుగు నెలల సమయం ఉంటుంది. దానికి తగినవిధంగా సన్నద్ధమవ్వాలి.
- మెయిన్స్‌లోని ప్రశ్నలను అర్థం చేసుకుని సాధించాలి.
- ప్రిలిమ్స్ పరీక్షతో పోల్చితే మెయిన్స్ పరీక్షలోని ప్రశ్నలు సాధించడానికి ఎక్కువ సమయం ఉంటుంది. ఉదాహరణకు ప్రిలిమ్స్‌లో ఆప్టిట్యూడ్ విభాగానికి 35 ప్రశ్నలకు 20 నిమిషాల సమయం ఉంటే... మెయిన్స్‌లో అదే విభాగం (డేటా ఎనాలిసిస్ అండ్ ఇంటర్‌ప్రెటేషన్)లో 30 ప్రశ్నలు సాధించడానికి 45 నిమిషాల సమయం ఉంటుంది. దీన్ని బట్టి ప్రశ్నల స్థాయి ఎలా ఉందో తెలుస్తుంది.
- **ప్రతిరోజూ మాదిరి పరీక్ష:** ఒకసారి సబ్జెక్టుల్లోని టాపిక్స్ అన్నీ నేర్చుకున్న తరువాత ఎస్బీఐ పీఓ ప్రిలిమ్స్ తరహాలోని మోడల్ పేపర్‌ను ఆన్‌లైన్ పద్ధతిలో రాయాలి. ఆపై దాన్ని విశ్లేషించుకోవాలి. తద్వారా అభ్యర్థులు తాము ఏ సబ్జెక్టు/ టాపిక్‌లలో ఇబ్బందిపడుతున్నారో.. దేన్ని సాధించడానికి ఎక్కువ సమయం తీసుకుంటున్నారో.. ఎక్కడ తికమక పడుతున్నారో తెలుసుకుంటారు. వాటిని అధిగమించేలా తమ ప్రిపరేషన్‌లో మార్పులు చేస్తూ కొనసాగించాలి. అవగాహన కోసం గత సంవత్సరం జరిగిన పరీక్షల కటాఫ్ మార్కులు ఎలా ఉన్నాయో తెలుసుకోవాలి. తాము రాసే పరీక్షలో సాధించే మార్కులను వాటితో బేరీజు వేసుకుంటూ ఉంటే తమ ప్రిపరేషన్ ఏ విధంగా ఉందో అంచనా వేసుకునే అవకాశం కలుగుతుంది.

సాధన (ప్రాక్టీస్) నిరంతర ప్రక్రియగా ఉండాలి. అసలు పరీక్ష రాసేవరకూ దాన్ని కొనసాగిస్తూనే ఉండాలి.

కటాఫ్ మార్కులు 2022

పరీక్ష	జనరల్	ఓబీసీ	ఈడబ్ల్యూఎస్	ఎస్సీ	ఎస్టీ
ప్రిలిమ్స్ (100)	59.5	58.25	59.5	52.5	47.75
మెయిన్స్ (250)	88.93	80.96	84.6	73.83	66.86
ఓవరాల్ (100) నార్మలైజ్డ్	48.12	43.37	43.01	40.81	38.42

పరీక్ష విధానం

ఫేజ్-I (ప్రిలిమ్స్)

సబ్జెక్టు	ప్రశ్నలు	మార్కులు	వ్యవధి
ఇంగ్లిష్ లాంగ్వేజ్ క్వాంటిటేటివ్	30	30	20 నిమిషాలు
ఆప్టిట్యూడ్	35	35	20 నిమిషాలు
రీజనింగ్ ఎబిలిటీ	35	35	20 నిమిషాలు
మొత్తం	**100**	**100**	**60 నిమిషాలు**

ఫేజ్-2 (మెయిన్స్)

సబ్జెక్టు	ప్రశ్నలు	మార్కులు	వ్యవధి
రీజనింగ్ అండ్ కంప్యూటర్ ఆప్టిట్యూడ్	40	50	50 నిమిషాలు
డేటా ఎనాలిసిస్ అండ్ ఇంటర్‌ప్రెటేషన్	30	50	45 నిమిషాలు
జనరల్/ఎకానమీ/ బ్యాంకింగ్ అవేర్‌నెస్	50	60	45 నిమిషాలు
ఇంగ్లిష్ లాంగ్వేజ్	35	40	40 నిమిషాలు
మొత్తం	**155**	**200**	**3 గంటలు**
ఇంగ్లిష్ లాంగ్వేజ్ (లెటర్ రైటింగ్ అండ్ ఎస్సే)	2	50	30 నిమిషాలు

ఫేజ్-3

గ్రూప్ ఎక్సర్‌సైజ్	20 మార్కులు	మొత్తం: 50 మార్కులు
ఇంటర్వ్యూ	30 మార్కులు	

సెక్షనల్ కటాఫ్ లేదు

ప్రిలిమినరీ, మెయిన్స్ ఆబ్జెక్టివ్ పరీక్షల్లో సెక్షనల్ కటాఫ్ మార్కులు లేవు. అంటే సెక్షన్లవారీగా కనీస మార్కులతో అభ్యర్థులు క్వాలిఫై అవ్వాల్సిన అవసరం లేదు. అన్ని సెక్షన్లకూ కలిపి అభ్యర్థులకు వచ్చిన మొత్తం మార్కులను అనుసరించి మెరిట్ ఆధారంగా తదుపరి దశకు ఎంపిక చేస్తారు.



– డా.జి.ఎస్. గిరిధర్
డైరెక్టర్, రేస్ ఇన్‌స్టిట్యూట్

నోటిఫికేషన్ వివరాలు

పోస్టుల సంఖ్య : 2000
విద్యార్హత (31.12.2023 నాటికి) : ఏదైనా డిగ్రీ
వయసు (01.04.2023 నాటికి) : 21-30 సంవత్సరాలు (జనరల్ అభ్యర్థులు)
దరఖాస్తు ఫీజు : ఎస్సీ/ఎస్టీ/పీడబ్ల్యూబీడీ అభ్యర్థులకు ఫీజు లేదు జనరల్/ఓబీసీ/ఈడబ్ల్యూఎస్‌లకు రూ.750
దరఖాస్తుకు చివరి తేదీ: 27.09.2023
ప్రిలిమ్స్ పరీక్ష : నవంబర్ 2023
మెయిన్స్ పరీక్ష : డిసెంబరు 2023/ జనవరి 2024
మూడో దశ : జనవరి/ఫిబ్రవరి 2024
తుది ఫలితాలు : ఫిబ్రవరి/మార్చి 2024
వెబ్‌సైట్ : www.sbi.co.in

జీతభత్యాలు: పీవోగా ఎంపికైన అభ్యర్థులకు రూ. 41,960 మూల వేతనంతో ప్రారంభమై.. డీఏ, హెచ్ఆర్ఏ, సీసీఏ, పీఎఫ్, లీవ్ రెంటల్ ఫెసిలిటీ, మెడికల్.. మొదలైన వాటితో దాదాపు లక్ష రూపాయల వరకూ గ్రాస్ శాలరీగా నెల వేతనం పొందే అవకాశం ఉంది. కోతలు పోనూ రూ. 70 వేలకు పైగా నెట్ శాలరీ వచ్చే అవకాశం ఉంది.

విదేశాల్లో పనిచేసే అవకాశం: ఎస్బీఐకి విదేశాల్లోనూ శాఖలున్నాయి. ఎంపికైన అభ్యర్థులకు విదేశాల్లో కూడా పనిచేసి అవకాశం ఉంటుంది.

తుది ఎంపిక

రెండో దశలోని మెయిన్స్ పరీక్షలో మొత్తం 250 మార్కులను నార్మలైజేషన్ పద్ధతిలో 75కు, మూడో దశలోని గ్రూప్ ఎక్సర్‌సైజ్, ఇంటర్వ్యూల్లోని 50 మార్కులను 25కు కుదిస్తారు. ఆ రెండు దశల మొత్తం మార్కుల్లో (100) అభ్యర్థులకు వచ్చిన మార్కుల ఆధారంగా తుది ఎంపిక జరుగుతుంది.

మూడు దశల్లో...

మూడు దశల ఎంపిక ప్రక్రియ ద్వారా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. మొదటిదశలో ఆబ్జెక్టివ్ తరహాలో నిర్వహించే ఆన్‌లైన్ పరీక్ష, రెండో దశలో ఆబ్జెక్టివ్, డిస్క్రిప్టివ్ తరహాలో నిర్వహించే ఆన్‌లైన్ పరీక్ష, మూడో దశలో సైకోమెట్రిక్, గ్రూప్ ఎక్సర్‌సైజ్, ఇంటర్వ్యూలు ఉంటాయి.

అభ్యర్థులను రెండు, మూడు దశల్లో నిర్వహించే పరీక్షల్లోని మార్కుల ఆధారంగా ఎంపిక చేస్తారు. మొదటి దశలో నిర్వహించే ప్రిలిమినరీ పరీక్ష అర్హత పరీక్ష మాత్రమే. మూడోదశలోని సైకోమెట్రిక్ పరీక్ష అభ్యర్థుల వ్యక్తిత్వాన్ని పరిశీలించే విధంగా ఉంటుంది. దీనికి ఎలాంటి మార్కులూ ఉండవు. ఈ దశలోని గ్రూప్ ఎక్సర్‌సైజ్, ఇంటర్వ్యూలకు మాత్రం మార్కులు ఉంటాయి.

నోటిఫికేషన్స్ ఉద్యోగాలు

తెలంగాణలో ఉపాధ్యాయ నియామకాలు

పోస్టులు 5089

తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో 5,089 టీచర్ పోస్టుల భర్తీకి సంబంధించి డీఎస్సీ/ టీచర్స్ రిక్రూట్‌మెంట్ టెస్ట్ (టీఆర్‌టీ) నోటిఫికేషన్ విడుదలైంది.
ఖాళీలు: ఎస్జీటీ- 2,575; స్కూల్ అసిస్టెంట్- 1,739, లాంగ్వేజ్ పండిట్- 611, పీఈటీ- 164.
అర్హతలు: పోస్టును అనుసరించి ఇంటర్మీడియట్, డిగ్రీ, పీజీ, డీఎడ్, బీఈడీ, టెట్. **వయసు:** అభ్యర్థుల గరిష్ఠ వయఃపరిమితి 44 ఏళ్లు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులు, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు అయిదేళ్లు, దివ్యాంగులకు పదేళ్లు సడలింపు ఉంటుంది.
ఆన్‌లైన్ దరఖాస్తులు: సెప్టెంబరు 20 నుంచి ప్రారంభం.
దరఖాస్తులకు చివరి తేదీ: అక్టోబర్ 21
పరీక్షలు (కంప్యూటర్ బేస్డ్): నవంబర్ 20 నుంచి 30 వరకు.
పరీక్ష కేంద్రాలు: మహబూబ్ నగర్, రంగారెడ్డి, హైదరాబాద్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం, నల్గొండ, సంగారెడ్డి. **దరఖాస్తు రుసుం:** రూ.1000.
వెబ్‌సైట్: https://schooledu.telangana.gov.in/ISMS/

సెంట్రల్ వర్సిటీలో..

పోస్టులు 95

యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్- డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ 95 పోస్టుల నియామకానికి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.

- డిప్యూటీ రిజిస్ట్రార్(డిప్యుటేషన్)-1 ● అసిస్టెంట్ లైబ్రేరియన్- 4
- అసిస్టెంట్ రిజిస్ట్రార్- 2 ● సెక్షన్ ఆఫీసర్- 2
- అసిస్టెంట్ ఇంజినీర్ (సివిల్/ ఎలక్ట్రికల్)- 02
- సెక్యూరిటీ ఆఫీసర్- 2 ● సీనియర్ అసిస్టెంట్- 2
- ప్రొఫెషనల్ అసిస్టెంట్-1
- జూనియర్ ఇంజినీర్ (సివిల్/ ఎలక్ట్రికల్)- 8
- అసిస్టెంట్ సెక్యూరిటీ ఆఫీసర్- 1
- జూనియర్ ప్రొఫెషనల్ అసిస్టెంట్- 2
- స్టాటిస్టికల్ అసిస్టెంట్- 1 ● ఆఫీస్ అసిస్టెంట్- 10
- లైబ్రరీ అసిస్టెంట్- 4 ● జూనియర్ ఆఫీస్ అసిస్టెంట్- 44
- హిందీ టైపిస్ట్- 1 ● ల్యాబొరేటరీ అటెండెంట్- 8

అర్హత: సంబంధిత విభాగంలో 10+2, డిగ్రీ, పీజీ, ఎంఫిల్, పీహెచ్‌డీ, నెట్/ స్లెట్/ సెట్‌తో పాటు పని అనుభవం ఉండాలి.
ఎంపిక: రాత పరీక్ష/ ట్రేడ్ టెస్ట్/ ఇంటర్వ్యూ ఆధారంగా.
దరఖాస్తు చిరునామా: అసిస్టెంట్ రిజిస్ట్రార్, రిక్రూట్‌మెంట్ సెల్, రూమ్ నెం: 221, ఫస్ట్ ఫ్లోర్, అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్, యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్, ప్రొఫెసర్. సి.ఆర్. రావు రోడ్, సెంట్రల్ యూనివర్సిటీ, గచ్చిబౌలి, హైదరాబాద్.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 30-09-2023.
దరఖాస్తు హార్డ్‌కాపీ స్వీకరణకు చివరి తేదీ: 06-10-2023.
వెబ్‌సైట్: https://uohyd.ac.in/

స్టాఫ్ నర్సు, పారామెడికల్ పోస్టులు

పోస్టులు 68

ఏలూరులోని జిల్లా వైద్యారోగ్య అధికారి కార్యాలయం, ఏలూరు జిల్లాలోని ప్రభుత్వాసుపత్రుల్లో కాంట్రాక్ట్/ అవుట్ సోర్సింగ్ ప్రాతిపదికన 68 పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.

- మెడికల్ ఆఫీసర్: 11 ● స్టాఫ్ నర్స్: 25
- ఫార్మసిస్ట్: 10 ● ల్యాబ్ టెక్నీషియన్: 4
- డేటా ఎంట్రీ ఆపరేటర్: 6 ● లాస్ట్ గ్రేడ్ సర్వీసెస్: 12

అర్హతలు: పోస్టును అనుసరించి పదో తరగతి, ఇంటర్, జీఎన్ఎం, డీఫార్మసీ, బీఫార్మసీ, డీఎంఎల్‌టీ, బీఎస్సీ.
వయసు: 42 సంవత్సరాలు మించకూడదు.
ఎంపిక: అకడమిక్ మెరిట్, అనుభవం, రిజర్వేషన్ ఆధారంగా.
దరఖాస్తు: ఆఫ్‌లైన్ దరఖాస్తులను ఏలూరులోని జిల్లా వైద్యారోగ్య అధికారి కార్యాలయంలో సమర్పించాలి.
దరఖాస్తుల సమర్పణకు చివరి తేదీ: 16-09-2023.
వెబ్‌సైట్: https://eluru.ap.gov.in/

వైఎస్సార్ జిల్లాలో..

పోస్టులు 12

కడపలోని డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ ఆఫీస్ వైఎస్ఆర్ జిల్లాలోని ప్రభుత్వాసుపత్రుల్లో కాంట్రాక్ట్/ అవుట్‌సోర్సింగ్ ప్రాతిపదికన 12 పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.

- ల్యాబ్ టెక్నీషియన్: 1 ● రేడియోగ్రాఫర్: 1
- పోస్ట్ మార్టం అసిస్టెంట్: 5 ● థియేటర్ అసిస్టెంట్: 4
- ఆఫీస్ సబార్డినేట్: 1 పోస్టు

అర్హతలు: పోస్టును అనుసరించి పదో తరగతి, ఇంటర్, సర్టిఫికెట్ కోర్సు, డీఎంఎల్‌టీ, బీఎస్సీ.
వయసు: 42 సంవత్సరాలు మించకూడదు.
ఎంపిక: అకడమిక్ మెరిట్, అనుభవం, రిజర్వేషన్ ఆధారంగా.
దరఖాస్తు: ఆఫ్‌లైన్ దరఖాస్తులను 'జిల్లా కోఆర్డినేటర్ ఆఫ్ హాస్పిటల్ సర్వీసెస్, ఓ-బ్లాక్, కొత్త కలెక్టరేట్, కడప, వైఎస్సార్ జిల్లా' చిరునామాకు పంపించాలి.
దరఖాస్తుల సమర్పణకు చివరి తేదీ: 15-09-2023.
వెబ్‌సైట్: https://kadapa.ap.gov.in/

సీనియర్ ఆఫీసర్, మేనేజర్‌లు

పోస్టులు 37

ముంబయిలోని హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (హెచ్‌పీసీఎల్)- 37 పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది

1. సీనియర్ ఆఫీసర్/ అసిస్టెంట్ మేనేజర్/ మేనేజర్: 27
2. సీనియర్ మేనేజర్: 06
3. చీఫ్ మేనేజర్/ డిప్యూటీ జనరల్ మేనేజర్: 04

అర్హత: సంబంధిత విభాగంలో డిగ్రీ, పీజీ, పీహెచ్‌డీ+ అనుభవం.
ఎంపిక: కంప్యూటర్ బేస్డ్ టెస్ట్, గ్రూప్ టాస్క్, పర్సనల్ ఇంటర్వ్యూ ఆధారంగా. **దరఖాస్తు రుసుము:** రూ.1180. ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగ అభ్యర్థులకు దరఖాస్తు ఫీజు మినహాయింపు ఉంటుంది.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 30-09-2023.
వెబ్‌సైట్: https://hindustanpetroleum.com/

INTERMEDIATE - 2024 (EM & TM)
వీలైనప్పుడు వీలైనంత.. చదువుకునే అవకాశం!
ఆన్‌లైన్‌లో కాన్సెప్ట్స్
ప్రశ్నలు - జవాబులు మోడల్ పేపర్లు ప్రీవియస్ పేపర్లు
ఈనాడు ప్రతిభ
తెలంగాణ
ఆంధ్రప్రదేశ్
pratibha.eenadu.net / eenadupratibha.net

పీజీ తప్పనిసరా?

మా అమ్మాయి ఎంబీబీఎస్ చివరి ఏడాది చదువుతోంది. తర్వాత తనతో మా గ్రామంలో ప్రాక్టీస్ పెట్టించాలని ఉద్దేశం. కానీ పీజీ లేకపోతే ఎంబీబీఎస్‌కు విలువే లేదంటున్నారు. తప్పకుండా పీజీ చేయాల్సిందేనా? - మాలతి

మీ అమ్మాయి ఈ పాటికే తన భవిష్యత్తు గురించి ఓ నిర్ణయానికి వచ్చి ఉండొచ్చు. మీ గ్రామంలో ప్రాక్టీస్ పెట్టించాలనేది మీ నిర్ణయమా? తనదా? నిర్ణయం ఎవరిదయినా, అందులో ఉండే లాభనష్టాలను చర్చించండి. మీ గ్రామంలో ప్రాక్టీస్ చేయడం వల్ల మీ గ్రామస్థులకు మెరుగైన వైద్యం అందించే అవకాశం ఉంటుంది. కానీ, మీరు హాస్పిటల్‌పై పెట్టిన పెట్టుబడి వెనక్కు రావడానికి చాలా సమయం పట్టవచ్చు. ప్రస్తుత పరిస్థితుల్లో గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నవారు కూడా శస్త్రచికిత్స లకోసం దగ్గరలో ఉన్న పట్టణాలకు వెళ్తున్నారు. ఎంబీబీఎస్ చదివిన చాలామంది సాధారణ జబ్బులు, ప్రాథమిక చికిత్సలకే పరిమితమవుతున్నారు. మరికొన్ని సందర్భాల్లో గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న వైద్యశాలలకు పట్టణాలనుంచి స్పెషలిస్ట్ సర్జన్లు వచ్చి శస్త్రచికిత్సలు చేస్తున్నారు. గ్రామీణ సమాజంలో కూడా ఆరోగ్యం, వైద్యంపై అవగాహన పెరగడం వల్ల రోగులు/బంధువులు చికిత్సకు వెళ్లేముందు డాక్టర్ల విద్యార్హతల గురించి కూడా వాకబు చేస్తున్నారు. ఒకవేళ మీ అమ్మాయి ఎంబీబీఎస్‌తోనే ప్రాక్టీస్ మొదలుపెడితే పని ఒత్తిడితో ఎప్పటికీ పీజీ చేయలేకపోవచ్చు. ప్రాక్టీస్‌తో నిమిత్తం లేకుండా, ఉన్నత విద్యార్హతలుండటం ఎప్పుడూ శ్రేయస్కరమే! పీజీతోనే ఉపాధి అవకాశాలు పెరుగుతాయనే గ్యారంటీ కూడా లేదు. మెడిసిన్ లాంటి ప్రొఫెషనల్ కోర్సుల్లో సర్టిఫికెట్‌లతో పాటు నైపుణ్యాలు కూడా చాలా అవసరం. మీ అమ్మాయి దీర్ఘకాలిక, స్వల్ప కాలిక ఆశయాలను దృష్టిలోపెట్టుకొని సరైన నిర్ణయం తీసుకోండి.

– ప్రొ. బెల్లంకొండ రాజశేఖర్, కెరియర్ కౌన్సెలర్

తరచూ మూడ్ మారుతుంటే..

కొందరు విద్యార్థుల మూడ్ ఎప్పుడెలా ఉంటుందో ఎవరికీ తెలియదు. కొన్నిసార్లు సంతోషానికి బ్రాండ్ అంబాసిడర్లలా.. కాసేపట్లోనే విషాదానికి సిసలైన చిరునామాలా కనిపిస్తుంటారు. క్షణ క్షణం మారిపోయే ఇలాంటి వారితో.. సహవిద్యార్థులు స్నేహం చేయడానికీ సంకోచిస్తుంటారు.

తరగతిలో రోషన్ ఎప్పుడెలా ప్రవర్తిస్తాడో ఎవరికీ తెలియదు. సంతోషంగా నవ్వుతూ ఉన్నవాడు కాస్తా క్షణాల్లోనే ఆవేశంగా మారిపోతాడు. రేష్మి పరిస్థితీ దాదాపుగా ఇలాగే ఉంటుంది. కొన్నిసార్లు ఆకాశమే హద్దు అన్నట్టుగా పొంగిపోతూ ఉంటుంది. మరికొన్ని సార్లు కుంగిపోతూ కనిపిస్తుంది. ఎప్పుడెలా స్పందిస్తారో తెలియని వారి ప్రవర్తనతో చుట్టుపక్కలవాళ్లు ఎంతో ఇబ్బందిపడుతుంటారు కూడా.

ఇలా 'మూడ్ స్వింగ్స్'తో ఇబ్బందిపడేవాళ్లు దూకుడుగా ఉంటారు. వీరి ఆవేశపూరితమైన ప్రవర్తన వల్ల కుటుంబసభ్యులు, సహవిద్యార్థులు, స్నేహితులు ఇబ్బందిపడుతుంటారు. ఎదుటివారి ఆలోచనలు, అభిప్రాయాలకు వీళ్లు ఏమాత్రం విలువనివ్వరు. ఇతరుల స్థానంలో తాముండి ఆలోచించడానికి ఇష్టపడరు. సరదాగా మాట్లాడుతూనే అకస్మాత్తుగా గొడవలకు దిగుతుంటారు. ఇలా తరచూ మూడ్స్ మారిపోవడం వల్ల అనర్థాలెన్నో జరుగుతుంటాయి. స్నేహితుల మధ్యా అపార్థాలూ, ఇతరులతో పోట్లాటలకూ కొదవుండదు.

దీన్నుంచి బయటపడాలంటే...

- సాధ్యమైనంతవరకూ దీన్నుంచి బయటపడటానికి ప్రయత్నించాలి. ఈ క్రమంలోనే ప్రాణ స్నేహితులు, కుటుంబ సభ్యులతో బాధలు, భయాలను పంచుకోవాలి.
- జీవితంలో దీన్నో భాగంగానే చూడాలిగానీ భూతద్దంలో చూస్తూ భయంకరమైన సమస్యలా ఊహించుకుని బెంబేలెత్తకూడదు.
- తమ ప్రవర్తను తామే అసహ్యించుకుంటూ ఉంటే పరిస్థితి మరింత క్లిష్టంగా మారుతుంది.
- ప్రతిచిన్న విషయానికీ స్పందించకుండా స్వీయ నియంత్రణ పాటించాలి. బాగా కోపం వచ్చినప్పుడు రివర్స్‌లో అంకెలు లెక్కపెట్టడం, దీర్ఘంగా శ్వాస తీసుకుని దాన్ని మెల్లగా బయటకు పదలడం లాంటివి సాధన చేసినా ఫలితం ఉంటుంది.
- సాధ్యమైనంతవరకూ మౌనంగా ఉండటానికి ప్రయత్నించాలి. అలాగే జరిగినదాన్ని పదేపదే గుర్తుచేసుకోకుండా దృష్టిని ఇతర విషయాల మీదకు మళ్లించాలి. అప్పుడు మనసులో ఆవేశానికి బదులు ఆలోచనలు చోటుచేసుకుంటాయి.
- మూడ్ ఆకస్మాత్తుగా మారిపోవడానికి వెనక ఉన్న అసలు కారణాలను అన్వేషించాలి. ఈ క్రమంలో ఆలోచనలు అటువైపు మరలడం వల్ల వెంటనే కోపం రాదు.
- మూడ్ తరచూ మారిపోవడానికి గల కారణాలను ఎలాంటి దాపరికాలూ లేకుండా స్నేహితులతో పంచుకోగలగాలి. కోపం రావడం వెనుక ఉన్న అసలు కారణాలు విశ్లేషించాలి.
- చాలా సందర్భాల్లో మన ప్రవర్తన మనకు బాగా నచ్చుతుంది. జరిగిన దాంట్లో అసలు మన తప్పేమీ లేదనే అనిపిస్తుంది. ఇలాంటప్పుడు జరిగినదాన్ని నిజాయతీగా విశ్లేషించి తప్పును ఎత్తిచూపే స్నేహితుల సలహాలు తీసుకోవాలి.
- జరిగిన వాటి గురించి స్వార్థంతో కాకుండా.. సహేతుకంగా ఆలోచించడానికి ప్రయత్నించాలి. మీ ఆలోచనా పరిధి విస్తరించే కొద్దీ.. చిన్నచిన్న విషయాలకు కోపం తెచ్చుకోవడం మానేస్తారు. అసలు వాటిని లెక్కలోకే తీసుకోరు.
- ఇతరుల పట్ల సహానుభూతి ప్రదర్శించడానికి ప్రయత్నించాలి. ఉదాహరణకు స్నేహితుడు చేసిన పొరపాటు వల్ల బాగా కోపం వచ్చిందనుకుందాం. అదే పరిస్థితులు మనకు ఎదురైతే ఏం చేస్తామనేది ఒకసారి ఆలోచించాలి. ఇలా ఇతరుల స్థానంలో ఉండి ఆలోచించడం వల్ల ప్రతి చిన్న విషయానికీ ఆవేశపడటం క్రమంగా తగ్గిపోతుంది.
- ఎంత గొప్పవాళ్లయినా కూడా కొందరు చిన్నతనంలో కొన్ని ప్రవర్తనాపరమైన లోపాలతో ఇబ్బందిపడే ఉండొచ్చు. వాటిని వాళ్లెలా మార్చుకుని ముందుకు వెళ్లారో ప్రముఖుల జీవిత చరిత్రలు చదివి తెలుసుకోవచ్చు.